# తపస్వి - క్రీడా / సినిమా

తెలుగు దినపత్రిక

సంపుటి : 11 | సంచిక : 198 | ( టీ మీడియా అనుబంధం ) | 27 సెప్టెంబర్ 2026 | ఆదివారం


ఏషియన్ గేమ్స్ 2026

## 44 ఏండ్ల నిరీక్షణకు తెర..




ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ సావన్ బర్వాల్ చరిత్ర సృష్టించాడు, పురుషుల మారథాన్‌లో రజత పతకం సాధించి.. ఈ విభాగంలో భారత్ 44 ఏండ్ల నిరీక్షణకు తెరదించాడు. జపాన్‌లోని నాగోయాలో శనివారం జరిగిన ఫైనల్లో బర్వాల్ 2 గంటల 11 నిమిషాల 37 సెకన్లలో రేసును పూర్తి చేశాడు. దీంతో వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో పాటు కొత్త జాతీయ రికార్డును నమోదు చేశాడు.

ఏషియన్ గేమ్స్ 2026

## అనాహత్ సింగ్ స్టన్నింగ్ షో.. స్క్వాష్ ఫైనల్లోకి భారత క్రీడాకారిణి



భారత యువ ఫైట్లర్, సిద్యాష్ క్రీడాకారిణి అనాహత్ సింగ్.. తన కెరీర్‌లో అత్యుద్భుత్త విజయాన్ని నమోదు చేసింది. ఏషియన్ గేమ్స్‌లో మహిళల సింగిల్స్ ఈవెంట్‌లో ఆమె ఫైనల్‌కు ప్రవేశించింది. సెమీస్‌లో జపాన్‌కు చెందిన ఆరో నెంబర్ ప్లేయర్ సటోమి వాటానపేపై 3-2 తేడాతో విక్టరీ కోట్టంది. 18 ఏళ్ల భారత ప్లేయర్ అనాహత్ .. అసాధారణ రీతెలో తన గేమ్‌ను ఆడింది. తొలుత రెండు సెట్లను కోల్పోయి 2-0 తేడాతో వెనుకబడ్డ అనాహత్.. ఆ తర్వాత్ అనూహ్యంగా కోలుకున్నది. ఏకంగా చివరి మూడు సెట్లలో విజయం సాధించి .. ఏషియన్ గేమ్స్‌లో తనకు పతకాన్ని ఖాయం చేసుకున్నది. అనాహత్ 9-11 11-13 12-10 11-6 11-3 స్కోరుతో ప్రత్యర్థిపై గెలిచింది.

ఏషియన్ గేమ్స్ 2026

## ఇరాన్‌తో థ్రిల్లింగ్ ఫైనల్.. భారత మహిళల కబడ్డీ జట్టుకు గోల్డ్ మెడల్




ఏషియన్ గేమ్స్ మహిళల కబడ్డీ ఈవెంట్‌లో భారత జట్టుకు స్వర్ణ పతకం దక్కింది. జపాన్‌లో జరుగుతున్న 2026 ఏషియన్ గేమ్స్‌లో భారత మహిళలు దుమ్మురేపారు. తాజా గేమ్స్‌లో ఇండియాకు ఇది మూడో గోల్డ్ మెడల్ కాగా, ఏషియన్ గేమ్స్‌లో నాలుగోసారి భారత్‌కు స్వర్ణ పతకం దక్కింది. టోకాయి సిటెటన్ జిమ్నాసియంలో ఇవాళ జరిగిన ఫైనల్‌లో ఇరాన్ తీవ్ర పోటీ ఇచ్చింది. హోరాహోరీగా సాగిన తుదిఫైట్‌లో భారత మహిళల జట్టు 37-34 పాయింట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. ఆఖరి నిమిషం వరకు ఇరాన్ తన పోరాట పటిమను ప్రదర్శించింది. చివరకు కబడ్డీ ఫైనల్లో ఇండియా తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్నది. ఏషియన్ గేమ్స్‌లో ఇండియన్ మహిళల జట్టు అయిదు సార్లు ఫైనల్స్‌లో ప్రవేశించగా, నాలుగు సార్లు స్వర్ణ పతకం గెలుచుకున్నది.

సినిమా

## కీర్తి సురేష్ మూవీపై తమిళనాడులో వివాదం

### హీరో భార్యకు నచ్చలేదని ప్రాజెక్ట్ నుంచి ఔట్



